# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, ఫిబ్రవరి 27, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- II నంబరు -- 3

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 8

## MONDAY, THE 27th FEBRUARY, 2012

**13 L.A. IX SESSION, VOL— II No. - 3**

**8 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్  శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్  కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : తొమ్మిదవ రోజు)

## సోమవారం, ఫిబ్రవరి 27, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. ప్రకటన

   ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించుట గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానాలు (అనుబంధం – 1)

4. 2012–2013 సంవత్సరానికి వార్షిక ఆదాయ –వ్యయ పట్టిక (బడ్జెట్) పై – చర్చ

5. సభా కార్యక్రమం

------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**సోమవారం, ఫిబ్రవరి 27వ తేదీ , 2012**

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by G.Mallesh garu and others "Regarding the need to make the ACB report on Liquor Syndicate Public -- is disallowed"

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu "Regarding the need for effective implementation of Employment Guarantee Scheme -- is disallowed".

(ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు " అవినీతి మంత్రులకు కొమ్ముకాస్తున్న ముఖ్యమంత్రి" అని రాసి ఉన్న ప్లకార్డులను సభలో ప్రదర్శించారు)

No placards inside the House. Please do not bring placards.

(అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి "జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి", "అధికారులకు ఒక న్యాయం, మంత్రులకు ఒక న్యాయం "ఏ.సి.బి నివేదిక బయట పెట్టాలి అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు )

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) (పోడియం వద్ద ఉండి) : కాగితం రాసి ఇవ్వమనండి సార్. మాకు ఉన్న హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారు. ఇంత దుర్మార్గం అయితే ఎట్లా సార్?

MR. SPEAKER: Let us go into question hour. Please go back.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి) : అధ్యక్షా, మీరు అనుమతి ఇచ్చిన తరువాత మొన్న చర్చ జరిగింది. ఆ స్టేట్‌మెంట్‌కి అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పరంగా మాకు చెప్పవలసిన బాధ్యత ఉంది కనుక మీ అనుమతితో జవాబును పూర్తి స్థాయిలో

చెప్పడం జరిగింది.  తొమ్మిది గంటల చర్చ జరిగింది, పూర్తి స్థాయిలో సమాధానం వచ్చింది.  మళ్లీ తిరిగి ఆ విషయాన్ని ప్రస్తావించడం సబబు కాదు.  ఇంకా ఏమైనా చెప్పవలసి వస్తే,  మీరు అనుమతిస్తే తప్పకుండా జవాబు చెప్పడానికి రెడీగా ఉన్నాము.  వారు అడిగిన ప్రతి ప్రశ్నకు  జవాబు చెప్పడం జరుగుతుంది. ఎందుకు వారు సభను స్టాల్ చేస్తున్నారో తెలియడం లేదు.  ఇది ప్రజాస్వామ్యం.  వారు ఒక్కరే కాదు. మిగతా  అపోజిషన్ పార్టీలకు సంబంధించిన ఇతర మిత్రుల ప్రధానమైన అంశాలను కూడా మనం దృష్టిలో పెట్టుకొని నడుచుకోవలసిన  అవసరం ఉంది.  క్వశ్చన్ అవర్ ఉంది.  ఒకటి, రెండు రోజులు మీ చొరవ వల్ల క్వశ్చన్ అవర్ జరిగింది. వివిధ అంశాల పైన బడ్జెట్, డిమాండ్స్‌లో  మళ్లీ ఒకసారి మాట్లాడుకుందామని ప్రతిపక్ష నాయకులను గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు “ ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, మద్యం రాజ్యం ముడుపులు  రాజ్యం” నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు )

MR. SPEAKER: Please co-operate.

(INTERRUPTIONS CONTINUED)

బడ్జెట్ పైన చర్చ ఉంది.  డిమాండ్స్ పైన చర్చ ఉంది. అప్పుడు మీరు మాట్లాడండి.  ఈ సమస్య గురించి మరొకసారి ప్రస్తావించండి.

(INTERRPTIONS)

మనకు ఎలాబరేట్ డిస్కషన్ జరిగింది. 9 గంటలు ఆ సబ్జెక్ట్ పైన చర్చించుకున్నాము.  మీరు మరొక రూపంలో రండి.  You come in another form.

(ఏ.సి.బి నివేదిక బయట పెట్టాలి, జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేస్తారు)

The House is adjourned for half-an-hour.

**(The House then adjourned for half-an-hour at 9.09 AM)**

10.20

(THE HOUSE RE-ASSEMBLED AT 10-25 AM WITH
HON'BLE SPEAKER IN THE CHAIR)

## ప్రకటన

### ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించుట గురించి

MR. SPEAKER: I am to announce to the House that the following bills will be taken up by the Assembly in the evening sitting on 28th February, 2012 and the Amendments to the Bills will be received up to 5-00 p.m. to-day.

1. The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment ) Bill, 2011 ( L.A. Bill No.19 of 2011.
2. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2011 (L.A. Bill No. 20 of 2011.
3. The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings ) (Amendment ) Bill, 2011 ( L.A. Bill No. 21of 2011).
4. The Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011 ( L.A. Bill No.24of 2011)
5. The Andhra Pradesh University of Law (Amendment) Bill, 2011 (L.A .Bill No. 25 of 2011)
6. The Andhra Pradesh Cooperative Societies( Amendment) Bill, 2012 ( L.A.Bill No. 1 of 2012).

These are the Bills which will be taken up in the after noon session of to-morrow. Amendments to the Bills will be received up to 5-00 p.m. to-day. I request the Members to please cooperate.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

(అంతరాయం)

To-day is the 5th day of the General Discussion on the Annual Financial Statement on the Budget. I request the Members to please participate.

( Interruptions from the TDP Members )

ఒక్క నిమిషం ఓపిక పట్టండి.

("మద్యం మంత్రులను బర్తరఫ్ చేయాలి", "ఏసిబి నివేదిక బయటపెట్టాలి" అని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

I request you to co-operate.

("జుడిషియల్ ఎంక్వైరీ వేయాలి", "అధికారులకు ఒక న్యాయం, మంత్రులకు ఒక న్యాయమా" అని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

(తెలుగుదేశం సభ్యులు "ఏసిబి నివేదిక బయటపెట్టాలి", "జుడిషియల్ ఎంక్వైరీ వేయాలి" అని నినాదాలు చేయసాగారు)

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, కాంగ్రెస్ రాజ్యం" అని నినాదాలు చేయసాగారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం – 1)

All Questions are deemed to have been answered.

Unfortunately the Question Hour is over. We have to go on with the business of the House—general discussion on the budget. Members have to participate. I request all the Floor Leaders to please cooperate.

(నినాదాల కొనసాగింపు)

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (కొండగల్)ః (పోడియం వద్ద నిలబడి)ః ముగ్గురు మంత్రులను తీసివేస్తే సభ సజావుగా జరుపుకోవచ్చు సార్.

MR.SPEAKER: Come in a different form. Definitely we have time. సభా సమయాన్ని ఉపయోగించుకుందాం. బడ్జెట్ పైన ప్రసంగించేటప్పుడు జనరల్ డిస్కషన్ కాబట్టి అనేక అంశాలపై మాట్లాడవచ్చు.

("మద్యం మంత్రులను బర్తరఫ్ చేయాలి", "ఏసిబి నివేదిక బయటపెట్టాలి" అని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, కాంగ్రెస్ రాజ్యం" అని నినాదాలు చేయసాగారు)

ఆ అంశంపై మనం సుదీర్ఘంగా చర్చించుకున్నాం. ఇంకో రూపంలో రండి. Come in another form.

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, కాంగ్రెస్ రాజ్యం" అని నినాదాలు చేయసాగారు)

## 2012-2013 సంవత్సరానికి వార్షిక ఆదాయ -వ్యయ పట్టిక (బడ్జెట్) పై - చర్చ

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం-దక్షిణం)ః అధ్యక్షా, 2012-13 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారు, పెద్దలు, గౌరవనీయులు ఆనం రామనారాయణ రెడ్డి గారు ప్రవేశపెట్టడం జరిగింది. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం అటు బలహీన వర్గాలకు, తాడిత, పీడిత వర్గాలకు చెందిన ప్రజానీకానికి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఏ రకమైన ప్రాధాన్యత ఇస్తుందో, ఉపాధి రంగాలకు ఏ రకమైన ప్రాధాన్యత ఇస్తుందో ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా స్పష్టంగా తెలియజేస్తున్నది.

ఉ.10.30.,

ముఖ్యంగా ఈ రోజు..........

(ప్రధాన ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వ శ్రీ మోత్కుపల్లి నరసింహులు, ఎ. రేవంత్ రెడ్డి, అంబటి బ్రాహ్మణయ్య, ప్రత్తిపాటి పుల్లారావు, కె. నారాయణ రెడ్డి, శ్రీమతి తానేటి వనిత, శ్రీమతి కోళ్ల లలిత కుమారి, శ్రీమతి సత్యవతి రాథోడ్, శ్రీ ఎ.ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీ చిన్నం రామకోటయ్య తదితరులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిల్చొని, "అధికారులకు ఒక న్యాయ్యం, మంత్రులకొక న్యాయమా?, ఏ.సి.బి. నివేదిక బయటపెట్టాలి, జుడిషియల్ ఎంక్వైరి వేయాలి, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్య ం మద్యం రాజ్యం, దొంగల రాజ్యం, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్య ం మద్యం రాజ్యం దోపిడి రాజ్యం, మద్యం మంత్రులను బర్తరఫ్ చేయలాంటూ " ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కల్గించసాగారు).

MR.SPEAKER: Please cooperate. చాలా రోజులు మనం సభా సమయాన్ని వినియోగించుకోలేకపోయాం. ఈరోజైనా మీరు బడ్జెట్‌పైన మాట్లాడండి. Any question on the

Budget, you can talk any thing.  I will give you an opportunity. Please use the opportunity.

(పోడియం వద్దనే నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాల కొనసాగివు)

The House is adjourned for Half-an-hour.

(Then the House at 10.33 a.m.  adjourned for Half-an-hour).

మ.12.10

(The House re-assembled at 12.12 P.M and
the Hon'ble Deputy Speaker took the Chair.)

## సభా కార్యక్రమం

(No sooner the House re-assembled than some of the TDP Members rushed towards the Podium and began raising slogans.)

(ఈ సందర్భంలో 'ఏసీబీ నివేదిక బయటపెట్టాలి.. జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయాలి' 'మద్యం మంత్రులను బర్తరఫ్ చేయాలి' అంటూ పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు.)

(ఇదే సందర్భంలో బిజెపి సభ్యులు శ్రీ ఇ. లక్ష్మీనారాయణ ' తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై పార్లమెంటులో బిల్లు పెట్టాలని శాసనసభలో తీర్మానం చేయాలి' అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డును ప్రదర్శిస్తూ తమ స్థానం వద్ద నిలబడ్డారు.)

MR. DEPUTY SPEAKER: Please resume your seats. Sridhar Babu Garu... Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః  అధ్యక్షా, నేను ఇంతకు ముందు కూడా అప్పీల్ చేయడం జరిగింది. వారు ఏ రాజకీయ ఉద్దేశంతో చేస్తున్నారనేది రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. సుధీర్ఘమైన చర్చకు మీరు అనుమతించి, పూర్తి స్థాయిలో చర్చ జరిగిన తర్వాత, ప్రభుత్వం తరపు నుంచి కూడా స్పష్టమైన జవాబు చెప్పిన తర్వాత మీ దగ్గర ఇంకేమైనా సమాచారముంటే సభ దృష్టికి తీసుకురమ్మని కోరడం జరిగింది. ఏ స్పష్టత లేకుండా చర్చకు సంబంధించి చర్చ జరిగేటప్పుడు ఏ అంశం కూడా మాట్లాడకుండా మరొక్కసారి సభా సమయాన్ని వృథా చేయకుండా ఉండే విధంగా గౌరవ ప్రతిపక్ష నాయకులు చర్యలు తీసుకోవాలి.

Sir, in fact, they have also come to the rescue of the Chair in conducting the business of the House. మీరు సభాపతి స్థానంలో ఉండి ఈ రోజు సభను పూర్తి స్థాయిలో సజావుగా జరపడానికి వారి సహకారం కూడా మీకు కావాలి. ప్రతిపక్ష పార్టీ వారు కేవలం రాజకీయ ఉద్దేశంతో చేస్తున్నారని చాలా స్పష్టంగా కనబడుతున్నది. వారు ఏ విధమైన ఆరోపణలు చేశారో వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు గాని, సంబంధిత మంత్రి గారు గాని, అదే విధంగా ఈ రోజు ఫ్లోర్‌లో ఆ సబ్జెక్టుకు సంబంధించి చూస్తున్న జి.ఎ.డి శాఖకు సంబంధించిన మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులపై సభా సమయం వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నది. ఈ రోజు మేం చెబుతున్నాం. నిజంగా వారు మాట్లాడదల్చుకుంటే, ఇంకేమైనా స్పష్టత కావాలంటే బడ్జెట్ పరంగా మరొక రూపంలో వచ్చి వారు మాట్లాడొచ్చు. అదే విధంగా డిమాండ్స్ రూపంలో మాట్లాడొచ్చు.

(ఈ సందర్భంలో '' ఏసీబీ నివేదిక బయటపెట్టాలి.. ఏసీబీ నివేదిక బయటపెట్టాలి'' అంటూ పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు.)

అధ్యక్షా, ఇది సరైంది కాదు.. చాలా మంది సీనియర్ సభ్యులు కూడా పోడియం దగ్గరికి రావడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. నరేంద్ర కుమార్ గారు, నర్సింహులు గారు, ఉమా మహేశ్వర రావు లాంటి సీనియర్ సోదరులు కూడా పోడియం దగ్గరికి రావడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. What they are reflecting? What they are showing to the younger legislators? ఏమిటి సార్ ఇది? They have to cooperate. మేము ప్రభుత్వ పక్షాన ఈ రోజు స్పష్టమైన జవాబు చెప్పడం జరిగింది. వారు స్పష్టత లేకుండా చర్చకు తీసుకురాదల్చుకున్న అంశంపై కూడా బాధ్యతగా ప్రజల్లో వున్న అంశంపై జవాబు చెప్పాలన్న ఉద్దేశంతో చెప్పడం జరిగింది. దయచేసి సభ సజావుగా జరగడానికి సహకరించండి. ఈ రోజు న్యాయమెవరికి జరిగింది, అన్యాయమెవరికి జరిగింది అనే విషయంలో అన్యాయమైన డిమాండు చేస్తున్నారు. అది ప్రజలు కూడా చూస్తున్నారు. స్పష్టంగా జవాబు చెప్పిన తరువాత కేవలం రాజకీయ దురుద్దేశంతో వారు చేస్తున్న కార్యక్రమాన్ని మేం ఖండిస్తున్నాం. డిఫరెంట్ ఫార్మ్‌లో రమ్మనండి అధ్యక్షా. మీరు సమయమిస్తే, ఇంకేమైనా మిగిలిపోయినవి వుంటే తప్పకుండా జవాబు చెబుతాం. స్పష్టంగా ముఖ్యమంత్రి గారు గాని, సంబంధిత శాఖకు సంబంధించిన సహచరులు గాని స్పష్టంగా జవాబు చెప్పడం జరిగింది.

ఈ రోజు మేము వారిని కోరుతున్నాం. ఇన్ని సార్లు కోరినా కూడా వారికి వేరే అంశంపై ఏ సమస్య లేనట్లు, ఈ రోజు రాష్ట్రంలో వున్న సమస్య కేవలం మద్యం సిండికేట్లపై మాత్రమే వున్నట్లు మాట్లాడుతున్నారు. మేం మరొక్కసారి చెబుతున్నాం. ఈ ఎక్సైజ్ పాలసీ విధానం ఇప్పటిది కాదు. అనేక

సంవత్సరాలుగా ఈ పాలసీ విధానంలో వున్న ఇబ్బందులు గాని, తప్పులు గాని సరిచేసి స్ట్రీమ్‌లైన్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వుంది. ఎక్సైజ్ పాలసీ విధానంపై చర్చ వచ్చినప్పుడు, కొత్త పాలసీ విధానాన్ని ఏ విధంగా తీసుకొద్దాం అనే చర్చలో వారు కూడా పాల్గొని కన్‌స్ట్రక్టివ్‌గా సజెషన్స్ ఇస్తే, దానికి కూడా సాదరంగా ఆహ్వానం పలికేందుకు సిద్ధంగా వున్నాం. ఇంత స్పష్టంగా చెబుతున్నప్పటికీ, సభను నడవనివ్వకుండా, సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. క్వశ్చన్ అవర్ పరంగా కూడా శాసన సభ్యులందరూ ఆవేదనతో వున్నారు. అనేక రోజుల నుండి బడ్జెట్ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో వారి నియోజకవర్గాలకు సంబంధించిన క్వశ్చన్స్ గాని, పాలసీ నిర్ణయాలకు సంబంధించిన క్వశ్చన్స్ విషయంలో వారు ఆవేదనతో చూస్తున్నప్పుడు ఈ విధమైన వైఖరి ఏమిటి అధ్యక్షా? తెలుగుదేశం పార్టీ సభ్యులకు మేం మరొక్కసారి మనవిచేస్తున్నాం. వారు అడిగిన ప్రతి అంశం విషయంలో వారికి జవాబు చెప్పడం జరిగింది. ఈ రోజు ఏసీబీ కోర్టు అంటే ఏమిటి? ఏసీబీ కోర్టు కూడా ఒక సెషన్స్ కోర్టుకు సంబంధించిన జడ్జ్ పొజిషన్లో వున్నవారు ఏసీబీ కోర్టుని నిర్వహించడం జరుగుతోంది. అయినా కూడా మరొక ఏసీబీ ప్రోబ్‌ని అడగడం జరుగుతుంది. ఇది ఎంతవరకు సమంజసం? అక్కడ ఏమీ లేని దానికి జ్యుడీషియల్ ప్రోబ్ అడిగి.. కేవలం వారి పార్టీకి సంబంధించి, వారి పార్టీ రాజకీయ లబ్ది గురించి ఆలోచన చేస్తున్నారు. అలాంటిది బయట చేసుకోమని చెప్పండి అధ్యక్షా. ఈ రోజు సభ నడవడానికి పూర్తి స్థాయిలో వారి సహకారం కోరుతున్నాను.

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తిరిగి ' ఏసీబీ నివేదిక బయటపెట్టాలి.. ఏసీబీ నివేదిక బయటపెట్టాలి ' అంటూ పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

శ్రీ పి. కేశవ్ః సార్, మంత్రి గారు సభలో అక్కడున్నప్పుడే మాట్లాడారు. దయచేసి మాకు మైకు ఇవ్వండి.

MR. DEPUTY SPEAKER: (Pointing attention towards the TDP Hon'ble Members who were standing near the Podium) Please take your seats. Your Member is asking for mike. Please take your seats. If you take your seats then I will give you mike. Please take your seats. Then only I can give mike to you. I only request you, particularly the main opposition. నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. జనరల్ డిస్కషన్లో భాగంగా ఆరు రోజులు బడ్జెట్ మీద చర్చ జరగాలి, ఇది ఐదవ రోజు. రేపటితో చివరి రోజు అవుతుంది. దయచేసి, మీరు మీకిచ్చిన సమయాన్ని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ఆ జనరల్ డిస్కషన్‌లో భాగంగా మీరు ఏం కావాలంటే అది మాట్లాడవచ్చు. ఉన్నటువంటి అవకాశాన్ని వినియోగించుకోకుండా, పోడియం దగ్గరకు వచ్చి ఇక్కడ కూర్చుని అల్లరి చేయడం వల్ల ప్రయోజనం లేదు. మీకు చర్చించాలన్న ఆలోచన వుంటే దయచేసి మీ స్థానాల్లో మీరు కూర్చోండి, మైకు తీసుకోండి. డిబేట్ జరిగేటప్పుడు మీరు తప్పనిసరిగా మాట్లాడొచ్చు.

మ.12.20

ఒక ప్రక్కన కొంత మంది సభ్యులు మైక్ పర్మిషన్ అడుగుతున్నారు, మరి కొంత మంది సభ్యులు పోడియం వద్ద అల్లరి చేస్తున్నారు వారి చెప్పేది వినాలా? మీరు చెప్పేది వినాలా?

(ఈ దశలో ' ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. మద్యం రాజ్యం.. ముడుపుల రాజ్యం.. ' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. Please resume your seats.

(ఈ దశలో ' అవినీతి మంత్రులను.. బర్తరఫ్ చేయాలి.. ఏసీబీ నివేదిక బయట పెట్టాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

Please go back to your seats. మీరు చేస్తున్నది సరైన పద్ధతి కానేకాదు. మీకు నిజంగా దీని మీద చర్చించాలనే ఆలోచన ఏ మాత్రం ఉన్నా.. బడ్జెట్ సమావేశాల్లో మీకు వచ్చే సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. దయచేసి మీ స్థానాల్లో మీరు కూర్చుంటే, తప్పనిసరిగా సభ్యలకు మాట్లాడే అవకాశం కలుగుతుంది. మీరు మాట్లడటం లేదు, మిగతా రాజకీయ పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తున్నారు. దయచేసి కూర్చోండి.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ)ః మీరు మా బాధ వినాలి సార్. మా బాధ వినడానికి ఒక నిమిషం మైక్ పర్మిషన్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః వారి స్థానాల్లో కూర్చోమని ముందు మీ సభ్యులకు చెప్పండి. ముందు మీ సభ్యులను వెనక్కు పిలిచిన తర్వాత మిగతా విషయాలు మాట్లాడండి. అలా చేయకుండా మీరేదో మాట్లాడితే, మీరు మాట్లాడే దాంట్లో అర్థం లేదు. I am appealing to you, to please go back to your seats.

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, అసెంబ్లీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా విప్‌లు, చీఫ్ విప్‌లు, మంత్రులు పోడియం దగ్గరకు వచ్చారు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః నాకు అటువంటి వారెవరూ కనిపించడం లేదు.

(ఈ దశలో ' కేకలు వేస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ఇది అసెంబ్లీ.. పరమ పవిత్రమైన హౌసులో ఇటువంటి కేకలు వేయడం సరైన విధానం కాదు. దయచేసి మీకు అప్పీలు చేస్తున్నాను. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ఇది సరైన పద్ధతి కానే కాదు. Please sit down.

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః ముఖ్యమంత్రి గారు సభాపతిని బెదిరిస్తాడు, మైకు పర్మిషన్ తీసుకుంటారు. (మైక్ లేకుండా)

(అంతరాయం)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు ః అధ్యక్షా, వీళ్లకు శాసన సభ మీద నమ్మకం ఉందా? అని అడుగుతున్నాను. మొన్న మద్యం మీద తొమ్మిది గంటల పాటు చర్చ జరిగింది. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు, వారి సభ్యులు మాట్లాడారు. అలాగే, చీఫ్ విప్‌లుగానీ, విప్‌లు గానీ, మంత్రులు గానీ పోడియం దగ్గరకు రాలేదు. ఒక అప్రజాస్వామ్యకంగా వీళ్లే పోడియం దగ్గరకు వచ్చి, ఈ రోజు ఈ సభను అప్రతిష్టపాలు చేస్తున్నారు. ఒక్క విషయాన్ని గమనించమని కోరుతున్నాను. ఈ శాసన సభ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది. రాష్ట్రంలో గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ప్రవేశ పెట్టిన బడ్జెట్ మీద చర్చ జరగవలసిన అవసరం ఉంది. వాళ్లు ఎంత దయనీయంగా తయారయ్యారంటే, స్పీకర్‌ని కూడా బెదిరించే స్థాయికి దిగజారారు, అంటే ఆ పార్టీ వారి సంస్కృతి ఇదేనా అని అడుగుతున్నాను. ఈ రోజు శాసన సభను ఒక వీధి మార్కెట్‌లాగా తయారు చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఉన్న ప్రజానీకమంతా ఈ రోజు శాసన సభను గమనిస్తున్నారు. ఈ శాసన సభలో మనం చట్టాలను తయారు చేయాలి. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టాలి. అంతేకాకుండా, ప్రతిపక్షంలో ఉన్న వారు స్పీకర్‌ను, ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నారు. ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపిస్తున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను, చంద్రబాబు నాయుడు గారు ఇదే సంస్కృతిని మీకు నేర్పించారా అని వారిని అడుగుతున్నాను. ఈ రోజు మీరు చేస్తున్న పని ఏమిటి? మీ తొమ్మిది సంవత్సరాల పాలనలో, మద్యం ఏరులై పారింది. అసలు మద్యాన్ని ఎవరు ప్రవేశ పెట్టారు? మీరే ప్రవేశ పెట్టారు. సంపూర్ణ మద్యపాన నిషేధం పేరుతో ఎన్.టీ రామారావు గారు మద్యాన్ని నిషేదిస్తే, ఆ నిషేదాన్ని తొలగించి మరలా రాష్ట్రంలో మద్యం ఏరులై పారే విధంగా చేసింది ఎవరు? నారా చంద్రబాబు నాయుడు గారు కదా? అని అడుగుతున్నాను.

ఈ రోజు మద్యం మీద వంకతో, శాసన సభలో ఉన్న ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాలు చేయాలని, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మీద ప్రభుత్వం మీద, మంత్రుల మీద, ఒత్తిడిని తీసుకొచ్చి, ఏదో రకమైన నెపంతో ఈ శాసన సభను భయపెడుతూ, ఆటంక పరచాలనే ఉద్దేశంతో వీళ్లు ప్రయత్నం చేస్తున్నారు.

(ఈ దశలో ' ఏసీబీ నివేదిక బయట పెట్టాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి నినాదాలను చేస్తూ అంతరాయం కలిగించ సాగారు)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు ః అధ్యక్షా, మద్యం మీద మొన్న తొమ్మిది గంటలు చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంలో నారా చంద్రబాబు నాయుడు గారు చాలా విషయాలు చెప్పారు.

(అంతరాయం)

మొన్న నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, ఐఎండీ విషయాన్ని ప్రస్తావించారు. అసలు ఐఎండీ వ్యవహారం నుంచి ఎక్సైజ్ శాఖ వరకు జరిగిన అవకతవకలన్నింటికీ చంద్రబాబు నాయుడు గారు కారణం కాదా? అని అడుగుతున్నాను. ఆయనకు ఈ రాష్ట్ర అభివృద్ధి గానీ, ఈ రాష్ట్ర సంక్షేమం గానీ అక్కర లేదు. ఆయనకు కావాల్సింది ఒక్కటే.. ప్రభుత్వాన్ని బెదిరించడం, హెచ్చరికలు చేయడం.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి, మీ మీ స్థానాల్లో మీరు కూర్చున్నట్లయితే బడ్జెట్ మీద జరిగే చర్చలో మీరందరూ పాల్గొనవచ్చు. మీతో పాటు సభలో ఉన్న మిగతా పార్టీల సభ్యులు కూడా బడ్జెట్ మీద జరిగే జనరల్ డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేయాల్సి ఉంది. మీతో పాటు, వాళ్లకు కూడా వచ్చే అవకాశాలను దెబ్బతీసే విధంగా మీరు ప్రవర్తిస్తున్నారు. ఎంత విజ్ఞప్తి చేసినప్పటికీ మీరు మీ స్థానాల్లోకి వెళ్లడం లేదు. ఇది సభను నడుపుకునే విధానం కాదు. మీరంతా సీనియర్ శాసన సభ్యులు, దయచేసి మీ మీ స్థానాల్లోకి వెళ్లండి, గౌరవప్రదంగా సభను నడుపుకుందాం, దీని మీద చర్చిద్దాం. చర్చల ద్వారా ప్రజలకు మేలు చేసే ప్రక్రియలో మీరందరూ భాగాస్వాములుకండి. అలా కాకుండా ఈ విధంగా అల్లరి చేసి, బడ్జెట్ సమావేశాలను అటంక పరచాలని చూడటం సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

Please go back to your seats.  Please resume your seats.

Now, the House is adjourned to meet again at 9.00 a.m. on Tuesday.

(The House then adjourned at  12.30 p.m. to meet tomorrow at 9.00 a.m on Tuesday, the 28th day of February, 2012).